మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 1.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 307 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


కార్మిక దినోత్సవం

బుధవారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-36. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి తెల్లవారుజామున 4-02 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 3-11 వరకు. వర్జ్యం: ఉదయం 8-00 నుంచి ఉదయం 9-32 వరకు. రాహుకాలం: పగలు 12-12 నుంచి పగలు 1-47 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-46 నుంచి పగలు 12-37 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-11 నుంచి సాయంత్రం 6-43 వరకు. మే డే, నర్మదా నది పుష్కరాలు ప్రారంభం.

తొలిసారి 'జగద్గురు'గా

## దళితుడు



మహామండలేశ్వర్ మహేంద్రానందగిరిని గుర్తిస్తూ జునా అఖాడా ప్రకటన

మహా మండలేశ్వర్, మహంత్‌గా ఆయన ఇద్దరు శిష్యులకు హోదా

› 7

టీ20 వరల్డ్ కప్‌కు

## జట్టు ఖరారు



14 నెలల తర్వాత రిషబ్ పంత్ పునరాగమనం

చాహల్, సంజూకు పిలుపు

కేఎల్ రాహుల్, తిలక్‌వర్మకు నిరాశ

› 13



# మోదీ.. దమ్ముంటే రేవంత్‌పై ఈడీ వెయ్

## రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్



దానితోనే ఢిల్లీకి కప్పం కడుతున్న తెలంగాణ కాంగ్రెస్

రుణమాఫీ చెయ్యలె.. వడ్లకు 500 బోనస్ ఇయ్యలె

దేశంలో మళ్లీ పాత రోజులు తేవాలని కాంగ్రెస్ కుట్ర

లింగాయత్, మరాఠా ప్రజల డిమాండ్‌ను కాదని, రాత్రికి రాత్రే ముస్లింలను ఓబీసీల్లో చేర్చిందే కాంగ్రెస్

ఫేక్ వీడియోలు తయారుచేసి ప్రజాస్వామ్యాన్ని సీఎం అవమానించిండు: అల్లాదుర్గం సభలో మోదీ

› 8

## సీబీఐని రప్పించు.. ఐటీ సోదాలు చేయించు మీ ఇద్దరు మిలాఖత్ కాలేదని నిరూపించుకో

## ప్రధానికి కేసీఆర్ సూటి సవాల్

- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల కథ ఒడిసింది
- ఆ పార్టీలకు ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెడ్తరు
- సింగరేణిని ముంచే పనిలో బీజేపీ నిమగ్నమైంది
- బడేభాయ్ మోదీ.. ఛోటేభాయ్ రేవంత్ ఒక్కటే
- గోల్‌మాల్ చేసి కొత్త జిల్లాలను రద్దు చేస్తరట
- మోదీ అంత దరిద్రమైన, దుర్మార్గమైన పాలనలేదు
- గోదావరిని తమిళనాడుకు ఎత్తుకపోయే కుట్ర
- ఫ్రీ బస్సుతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డరు
- బీఆర్ఎస్ గెలిస్తేనే.. ఆటో కార్మికులకు బతుకు
- తెలంగాణ నిలవాలంటే బీఆర్ఎస్ గెలవాలె
- నేను బతికున్నంతకాలం బీఆర్ఎస్ సెక్యులర్
- నా కంఠంలో ప్రాణమున్నంత వరకు తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంట
- కొత్తగూడెం రోడ్‌షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

› 2

సీఎం రేవంత్ 'ఆర్ ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నాడని అంటున్న మోదీ.. అదే నిజమైతే, మీరిద్దరు మిలాఖత్ కాకపోతే వెంటనే రేవంత్‌పై విచారణకు ఆదేశించు. ఈడీని దించు, ఐటీని దించు. ఎక్కడెక్కడ దొంగతనం జరుగుతున్నదో పట్టుకో! ప్రజలకు ఒక్కటే చెప్తున్న మోదీ, రేవంత్ ఒక్కటే. మీదికి నాటకాలు ఆడుతరు. వీరిలో ఎవరికి ఓటేసినా అది గోదావరిలో పారేసినట్టే. బీజేపీ, కాంగ్రెస్‌తో రాష్ట్రానికి లాభమేమీ లేదు.

-కేసీఆర్

## ఎన్నికల తర్వాత థర్డ్‌ఫ్రంట్‌కు చాన్స్

ఎన్డీయే కూటమికి 200 సీట్లు కూడా రావు

బీజేపీ, కాంగ్రెస్ రెండూ తెలంగాణ శత్రువులే

ఢిల్లీ లిక్కర్ పాలసీ ఓ రాజకీయ కుంభకోణం

నేతలకు బెయిల్ ఎందుకు రాదో న్యాయవ్యవస్థ ఆలోచించాలె

హామీలకు మోసపోయామని తెలంగాణ ప్రజలకు అర్థమైంది

ఏఎన్ఐ ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

› 3

## ఏప్రిల్ ఎండలు రికార్డు బద్దలు

వందేండ్లలో గరిష్ఠం ఇదే

పలుచోట్ల 44 డిగ్రీలకు ఉష్ణోగ్రత

5 రోజులు వడగాడ్పులు

› 10

## కొవిషీల్డ్‌పై ఆందోళన వద్దు

సమస్యలుంటే తొలి డోసు తర్వాతే బయటపడాలి

మూడేండ్ల తర్వాత ప్రమాదాలు వచ్చే చాన్సే లేదు

డాక్టర్ ఎంఎస్ఎస్ ముఖర్జీ

› 12

# 19 జిల్లాలు రద్దు?

## లోక్‌సభ నియోజకవర్గాల వారీగానే కొత్త జిల్లాలు

## ఒక చానల్ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ ప్రకటన

### అదే జరిగితే తెలంగాణలో ఉండేవి 17 జిల్లాలే



రేవంత్ త్వరలో రద్దు చేస్తారంటూ ప్రచారమవుతున్న జిల్లాల జాబితా

హైదరాబాద్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): స్వరాష్ట్రం సిద్ధించిన తరువాత ఏర్పాటైన కొత్త జిల్లాలు రద్దు కానున్నాయా? కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాల ఆధారంగా జిల్లాలను ఏర్పాటు చేయబోతున్నదా? రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామంటున్న రేవంత్‌రెడ్డి సర్కార్ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను తుడిచి వేసేందుకు కంకణం కట్టుకున్నదా? అంటే అవుననే › 8వ పేజీలో

1. ఆసిఫాబాద్, 2. జనగామ, 3. మంచిర్యాల, 4. హన్మకొండ, 5. నిర్మల్, 6. ములుగు, 7. జగిత్యాల, 8. సంగారెడ్డి, 9. సిద్దిపేట, 10. జోగులాంబ గద్వాల, 11. కొత్తగూడెం, 12. కామారెడ్డి, 13. సూర్యాపేట, 14. రంగారెడ్డి, 15. సిరిసిల్ల, 16. భూపాలపల్లి, 17. వికారాబాద్, 18. నారాయణపేట, 19. వనపర్తి

# రైతుబంధు రివర్స్!

- రైతుల బ్యాంకు ఖాతాల్లోంచి పైసలు వెనక్కి..
- తిరిగి సర్కారు ఖాతాలోకి పెట్టుబడి సాయం
- రాష్ట్రవ్యాప్తంగా వేల మంది రైతుల్లో ఆందోళన
- బ్యాంకు ఖాతాల్లో పొరపాటే కారణమని గుర్తింపు
- ముందస్తుగా వెరిఫికేషన్‌లో అధికారుల వైఫల్యం
- ఇప్పుడు తీరిగ్గా తప్పులు సరిదిద్దుతున్న వైనం
- ఆ డబ్బులు తిరిగి రైతులకు జమయ్యేదెప్పుడో!

హైదరాబాద్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): యాసంగి రైతుబంధు పంపిణీలో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. రైతుల ఖాతాల్లో జమ చేసిన రైతుబంధు పైసలు మళ్లీ వెనక్కి వెళ్తున్నాయి. రైతుల ఖాతాల నుంచి తిరిగి సర్కారు ఖాతాలో జమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది రైతుల ఖాతాల నుంచి రైతుబంధు డబ్బులు మళ్లీ వెనక్కి వెళ్తున్నట్టు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. ఐదెకరాల వరకు రైతుబంధు వేశామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ తమకు ఇంకా రాలేదంటూ › 11వ పేజీలో



## రైతుబంధు నాకే రాలె

డబ్బులేవయ్యా అంటే ఉద్యోగులకు జీతాలిచ్చినంక ఇస్తనన్నడు పెద్దాయన

మంత్రి తుమ్మల వ్యాఖ్యలు

› 11








